## పాతబస్తీలో ఈడీ సోదాలు

హైదరాబాద్ నగరంలో మరోసారి ఈడీ సోదాలు జరిగాయి. సోమవారం ఉదయం భూదాన్ ల్యాండ్ వ్యవహారం లో ఈడి సోదాలు జరిగాయి. మహేశ్వరం ల్యాండ్ విషయం లో సోదాలు జరిపారు. భూధాన్ ల్యాండ్ ను అక్రమం గా లే అవుట్ చేసి మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా అమ్మకాలు చేసినట్లు గుర్తించారు. పాత బస్తీ లో మున్వర్ ఖాన్ , ఖదీర్ ఉన్నిసా, షర్ఫాన్, షూకుర్ ఇంట్లో ఈ డీ సోదాలు చేసింది. గతంలో ఇదే కేసులో ఐఏఎస్అధికారి అమయ్ కుమార్ నీ ఈడీ విచారణ చేసింది.


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి

రి.నెం. 119/2015

ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా

ఉచిత కళ్యాణ మండపం

స్వయం ఉపాధి శిక్షణ

ఉచిత రక్తదానము

ఉచిత న్యాయ సలహాలు

ఉచిత కంప్యూటర్ శిక్షణ

సంప్రదించవలసిన చిరునామా

అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్,B.A.L.L.B

ఆళ్లగడ్డ

9440232308,9494498787




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 28-04-2025 సంపుటి : 06 సంచిక : 350 పేజీలు : 8 వెల : రూ 1-00


## తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం



తిరుపతి, ఏప్రిల్ 28: తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చంద్రగిరి నియోజకవర్గంపాకాల మండలం నేంద్రకుంట సమీపంలోని కోనప?ప రెడ్డి పల్లి ఓ కారు అదుపు తప్పి కంటైనర్ కిందకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.తమిళనాడుకు చెందిన ఏడుగురు భక్తులు కారులో తిరుమలకు బయలుదేరారు. అయితే పాకాల వద్ద కారు ఓవర్‌టేక్ చేయబోయి అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కంటైనర్ ఢీట్టింది. ఆపై కంటైనర్ కిందకు కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఘటనా స్థలంలోనే తమిళనాడుకు చెందిన ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఓ వృద్ధురాలు, చిన్నారి తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇద్దరికి స్థానిక ఆస్పత్రిలో చికిత్స జరుగుతోంది. కారు ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.కారులో ఉన్నవారిని రక్షించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. కారు పూర్తిగా కంటైనర్ కిందకు వెళ్లిపోవడంతో వెంటనే దాన్ని బయటకు తీశారు. కానీ అప్పటికే కారులో ఉన్నవారు చనిపోయినట్లు ధృవీకరించారు. అలాగే పోలీసులు అక్కడకు చేరుకుని ప్రమాద స్థలిని పరిశీలిస్తున్నారు. ఇంతటి ఘోర ప్రమాదాన్ని చూసి చుట్టుపక్కల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మృతి చెందిన వారిలో




ఇద్దరు పురుషులు, ఇద్దరు స్త్రీలు, ఒక బాలుడు ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే తిరుపతి జిల్లా కలెక్టర్ వేంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ గీతమ్మ, బాలుడు క్రీస్విన్‌లకు రుయాలో ప్రథమ చికిత్స చేశారు. అనంతరంక్షతగ్రాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశంతో హుటాహుటిన వారిని స్విమ్స్‌కు తరలించేలా కలెక్టర్ వేంకటేశ్వర్ చర్యలు తీసుకున్నారు.

**సీఎం చంద్రబాబు విచారం**

తిరుపతి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. పాకాల మండలం తోటపల్లి వద్ద కంటైనర్‌ను కారు ఢీ కొన్న ఘటనలో కారులోని వారు ప్రాణాలు కోల్పోయారని.. ఈ ప్రమాదంలో ఐదుగురు చనిపోగా మరికొందరు గాయపడ్డారన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని జిల్లా అధికారులను సీఎం ఆదేశించారు. క్షతగాత్రులకు రుయా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్టు అధికారులు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా సాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు.

## భారత్ జోలికి ఎవరైనా వస్తే మటాష్ అయిపోతారు..



అమరావతిఏప్రిల్ 28 ):: హైదరాబాద్ లో 14 నెలల్లో హైటెక్ సిటీ పూర్తి చేశామని, భవిష్యత్ అంతా ఐటీదేనని అపట్లో పిలుపు ఇచ్చానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విట్ కాలేజ్ లో వి.లాంచ్ ప్యాడ్‌లో-2025 స్టార్ట్ అప్ ఎక్స్ పో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశముఖ్ బ్లాక్ నూతన భవనాలను ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా సీఎం చం ద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులుంటారని, అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారని అన్నారు. తెలుగువాళ్ల జనాభా5శాతమే..ఐఐటీల్లో సీట్లు మాత్రం 20 శాతం మనోళ్లవే అని వ్యాఖ్యానిం చారు.మే 2న ప్రధాని మోదీ అమరా వతికి వస్తున్నారని, ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోందని సీఎం చంద్రబాబు అన్నారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశానని, ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నానని అన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేదని, ఇప్పుడు ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉందని అన్నారు. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్లు వస్తున్నాయని చంద్రబాబు అన్నారు.భారత్ జోలికి ఎవరైనా వస్తే మటాష్ అయిపోతారని, భారత్‌ను ఉగ్రవాదం ఏం చేయలేదని సీఎం అన్నారు. రాబోయే రోజుల్లో భవిష్యత్ అంతా ంఎదేనని, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పారదర్శకత తీసుకొచ్చామన్నారు. స్వర్ణాంధ్ర-2047కు రోడ్ మ్యాప్ సిద్ధం చేశామని చెప్పారు. పహల్గామ్‌లో ఉగ్రదాడి ఘటన దారుణమైందని, భారత్ జోలికి వస్తే మటాష్ అయిపోవాల్సిందేనని ఆయన మరోసారి స్పష్టం చేశారు.

## మే 2వ తేదీన అమరావతికి ప్రధాని మోదీ రాక



కృష్ణా, ఏప్రిల్ 28 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమరావతిరాజధాని పునర్‌నిర్మాణపనుల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న నేపథ్యంలో మచిలీపట్నంలో మంత్రులు, ఎమ్మెల్యేలు మీడియా సమావేశం నిర్వహించారు.మచిలీపట్నం కలెక్టరేట్‌లో ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రులు వంగలపూడి అనిత , కొల్లు రవీంద్ర బిసి జనార్ధన రెడ్డి వాసంశెట్టి సుభాష్‌జిల్లా ఎమ్మెల్యేల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, బీసీ జనార్ధన రెడ్డి మాట్లాడుతూ.. మే 2న జరిగే అమరావతి నిర్మాణ పునఃప్రారంభ పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. జగన్ మూడు రాజధానుల పేరుతో అమరావతిపై కుట్రలు చేశారని మండిపడ్డారు.ప్రజల ఆకాంక్షల మేరకు మళ్లీ అమరావతి పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. రాష్ట్ర నలుమూలలనుంచి ప్రజలు పెద్దఎత్తున తరలి రానున్నారని తెలిపారు. కృష్ణా జిల్లా నుంచి లక్ష మంది జనం వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. సభకు విచ్చేసిన ప్రజలకుఅన్నిరకాల సదుపాయలు కల్పించేలా అధికారులను సన్నద్ధం చేస్తున్నామన్నారు.అమరావతి రాజధానినిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గతంలో విశాఖ కేంద్రంగా ప్రధాని లక్షల కోట్ల పెట్టుబడులకుశ్రీకారం చుట్టారన్నారు. ఇప్పుడు ప్రజల రాజధాని మన రాజధాని అమరావతినిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నారని తెలిపారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు.

## ఏపీ బీజేపీకి కొత్త ఛీఫ్





విజయవాడ, ఏప్రిల్ 28 ఆంధ్రప్రదేశ్ బీజేపీలో నాయకత్వ సమస్య ఇబ్బందికరంగా మారినట్లు కనిపిస్తుంది. కేవలం టీడీపీ, జనసేనతో కలసి పోటీ చేయడం వల్లనే ఆ మాత్రం నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచింది. లేకుంటే ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ బలం ఒక్క శాతం ఓట్లు మాత్రమే. అంటే దీనికి ప్రధాన కారణం నాయకత్వ లేమి అని కేంద్ర నాయకత్వం కూడా నిర్ధారణకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి నుంచే కాదు.. తొలి నుంచి ఈ సమస్య ఉంది. టీడీపీతో జట్టుకడితేనే నాలుగు స్థానాలు సాధించి ఇటు శాసనసభలోనూ, అటు పార్లమెంటులోనూ కమలం పార్టీ అడుగు పెడుతుంది. పేరున్న నేతలున్నప్పటికీ వారు రాష్ట్ర స్థాయిలో ఓటర్లను ప్రభావితం చేయగలవారు ఎవరూ లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని చెప్పకతప్పదు.ఎవరి ప్రభావం... గత ఎన్నికల్లో పురంద్రీశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ ఆమె ప్రభావం పనిచేసింది తక్కువేనని చెప్పాలి. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసినప్పుడు పురంద్రీశ్వరి ఎన్టీఆర్ కుమార్తె అయినప్పటికీ విశాఖలో ఓటమి పాలయ్యారు. సో.. పురంద్రీశ్వరి అయినా... అంతకు ముందు సోము వీర్రాజు అయినా.. ఆ ముందు కన్నా లక్ష్మీనారాయణ అయినా పార్టీ ఓటు బ్యాంకును పెంచే ప్రయత్నం చేయలేదు. అంటే వారికి అంతా సత్తా లేదు. మోదీ చరిష్మా కూడా ఏపీలో పెద్దగా పనిచేయకపోవడంతో ఇతర పార్టీల పైన ఆధారపడి గెలవాల్సిన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. సామాజికవర్గాల వారీగా, ఆస్తుల పరంగా చూసినా అంతే. ఏ మాత్రం పనిచేయదన్నది గత కొన్ని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. అయితే ఇప్పుడు పురంద్రీశ్వరిని మార్చాలని కేంద్ర నాయకత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ పదవిని ఎవరికి ఇవ్వాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఎవరికి ఇచ్చినా ఒరిగేదేమీ లేదన్న సంగతి తెలిసినా పార్టీని కొంతైనా ఊపు కలిగించేలా తీసుకెళ్లే నేత కోసం కేంద్ర నాయకత్వం అన్వేషిస్తుందని తెలిసింది. పురంద్రీశ్వరికి పదోన్నతి ఇచ్చి ఇక్కడ బీజేపీ అధ్యక్షుడిగా సుజనా చౌదరిని నియమిస్తారన్న ప్రచారం కూడా జరుగుతుంది. సుజనా చౌదరి అయితే ఆర్థికంగా బలవంతుడు కావడంతో ఆయనకు పదవి ఇస్తే పార్టీ కార్యక్రమాలను విరివిగా నిర్వహించే అవకాశముందని ఆయనను ఎంపిక చేస్తారన్నది కూడా గత కొంతకాలంగా వినపడుతుంది. . కానీ పురంద్రీశ్వరి, సుజనాచౌదరి ఒకే సామాజికవర్గం కావడంతో ఈసారి బీసీలకు పదవి ఇవ్వాలని డిమాండ్ వినపడుతుంది. జనసేనలో కాపు సామాజికవర్గానికి చెందిన పవన్ కల్యాణ్ అధినేతగా ఉండగా, టీడీపీకి చంద్రబాబు ఉన్నారు. ఈ రెండు సామాజికవర్గాలు కాకుండా బీసీలకు అప్పగిస్తే ఆ ఓటు బ్యాంకును తెచ్చుకునేందుకు అవకాశముంటుందని భావిస్తున్నారు. మరొకవైపు రెడ్డి సామాజికవర్గం నుంచి కూడా కొన్ని పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెబుతున్నారు. అయితే ఎప్పటికప్పుడు కేంద్ర నాయకత్వం ఆలోచనలు మారుతుండటంతో చివరకు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారన్నది తేల్చరు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో పార్టీ పదవి ఎవరికిస్తే ఆ సామాజికవర్గం కాకుండా వేరే సామాజికవర్గానికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వనున్నారన్న టాక్ బలంగా వినపడుతుంది.

## బాల్య వివాహాల నిర్మూలనకు సమష్టి కృషి : జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా





---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 28-మే 2వ తేది నుండి జూన్ 12వ తేది వరకు 12 రకాల థీమ్స్ తో కిషోర్ వికాసం ప్రత్యేక కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి రాజుకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జిల్లా స్థాయి కిషోర్ వికాస సమ్మర్ క్యాంపు కార్యక్రమ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, ఐసిడిఎస్ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు సమష్టి కృషి చేయడం ద్వారానే వాటిని పూర్తి స్థాయిలో రూపుమాపే అవకాశం ఉంటుందన్నారు. కిషోర్ వికాస సమ్మర్ క్యాంపు కార్యక్రమం ద్వారా మే 2వ తేది నుండి జూన్ 12వ తేది వరకు 12 రకాల థీమ్స్ లలో ఎంఎస్కే, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, విఓఎలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా 15 సం.ల నుండి 18 సం.ల మధ్య ఉన్న బాలికలతో పాటు వారి తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా జూన్ 4వ తేది నుంచి జూన్ 10వ తేది వరకు గ్రామ పంచాయతీ పరిధిలో కూడా చిల్డ్రన్ గ్రామ సభ నిర్వహించి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలన్నారు. వివాహాలను తప్పనిసరిగా రిజిస్టర్ చేయడం ద్వారా బాల్య వివాహాల పరిమితి తగ్గే అవకాశం ఉంటుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థినిలు డ్రాప్ ఔట్స్ అయితే వారిని తిరిగి పాఠశాల/కళాశాలలో చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఎపిఎంలు, సూపర్వైజర్లు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు

# సంపాదకీయం

మంగళవారం 29-04-2025

## కాళ్ల బేరానికి పాకిస్తాన్

భారత్ వైఖరితో తర్జనభర్జన అవుతున్న పాకిస్తాన్.. ఉగ్రదాడిని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తూ సంచలన కామెంట్స్ చేస్తోంది. తమ పాత్రేమీ లేదంటూ ఒకరోజు.. యుద్ధానికి సిద్ధమంటూ మరోసారి వ్యాఖ్యలు చేస్తూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. ముఖ్యంగా.. పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. తాజాగా.. పహల్గామ్ ఉగ్రదాడి వ్యవహారంలో రష్యా, చైనా జోక్యం చేసుకోవాలని కోరారు. భారత్ అబద్ధం చెబుతోందా?.. తాము వాస్తవాలు మాట్లాడుతున్నామా?.. అనే అంశాలను వెలికితీసేందుకు దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయొచ్చని ఖవాజా ఆసిఫ్ విజ్ఞప్తి చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్– పాకిస్థాన్ సంయమనం పాటించాలని.. ఉద్రిక్తతలను తగ్గించేందుకు చైనా కృషి చేస్తుందని వెల్లడించింది. అదేసమయంలో.. ఉగ్రవాదంపై పోరాటం అన్ని దేశాల ఉమ్మడి బాధ్యత అని స్పష్టం చేసింది. ఇప్పటికే.. పహల్గామ్ ఉగ్రదాడిని అమానవీయ చర్యగాపేర్కొంది డ్రాగన్.పహల్గాం ఉగ్రదాడి భారత్?పాకిస్థాన్ సంబంధాలలో మరో చీలికను సృష్టించింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాద సంస్థలు ఉన్నాయనే ఆరోపణలు భారత్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించాయిపహల్గాం ఉగ్రదాడి భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేసింది. దీని పర్యవసానంగా అటారీ?వాఘా సరిహద్దు మూసివేతతో సామాన్యుల జీవితాలు అస్తవ్యస్తమయ్యాయి. మూడు రోజుల్లో 450 మందికి పైగా భారతీయులు పాకిస్థాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చారు, అలాగే 200 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి తమ దేశానికి చేరుకున్నారు. ఈ ఉద్రిక్తతలు వివాహాలు, కుటుంబ సంబంధాలు, మరియు సాంస్కృతిక బంధాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.పహల్గాం ఉగ్రదాడి భారత్?పాకిస్థాన్ సంబంధాలలో మరో చీలికను సృష్టించింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాద సంస్థలు ఉన్నాయనే ఆరోపణలు భారత్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఫలితంగా, రెండు దేశాల మధ్య దౌత్య చర్చలు స్తంభించాయి, మరియు అటారీ?వాఘా సరిహద్దు మూసివేయబడింది, ఇది రెండు దేశాల పౌరుల ప్రయాణాలను తీవ్రంగా ప్రభావితం చేసింది.ఉద్రిక్తతల నేపథ్యంలో, మూడు రోజుల్లో 450 మందికి పైగా భారతీయులు వాఘా సరిహద్దు ద్వారా పాకిస్థాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చారు. వీరిలో గురువారం 100 మంది, శుక్రవారం 300 మంది, శనివారం పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) 2025 ప్రసార బృందంలోని 23 మంది భారతీయులు ఉన్నారు. అదే విధంగా, 200 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి తమ దేశానికి చేరుకున్నారు. అయితే, దీర్ఘకాలిక వీసాలు, ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా కార్డులు, లేదా 'రిటర్న్ టు ఇండియా' స్టాంపులు కలిగిన వారిని సరిహద్దు దాటనివ్వకుండా అధికారులు నిరాకరించారు.సరిహద్దు మూసివేత భారత సంతతి కలిగిన విదేశీ పౌరులను కూడా ప్రభావితం చేసింది. పాకిస్థాన్‌లోని నాన్కానా సాహిబ్‌లో నివసిస్తున్న ఒక కెనడియన్ సిక్కు కుటుంబం వాఘా సరిహద్దు ద్వారా భారత్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించగా, భారత ఇమ్మిగ్రేషన్, భద్రతా అధికారులు అడ్డుకున్నారు. వారిని దుబాయ్ ద్వారా విమాన మార్గంలో ప్రయాణించమని సూచించారు. ఈ ఆంక్షలు సిక్కు యాత్రికులు, కుటుంబ సందర్శనల కోసం పాకిస్థాన్‌కు వెళ్లే వారిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.సరిహద్దు మూసివేత భారత్?పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాహ సంబంధాలను దెబ్బతీసింది. రాజస్థాన్‌లోని బర్మేర్‌కు చెందిన షైతాన్ సింగ్ మరియు పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌కు చెందిన కేసర్ కన్వర్ మధ్య నాలుగేళ్ల క్రితం నిశ్చయమైన వివాహం, వీసా సమస్యల కారణంగా ఇప్పటివరకు జరగలేదు. ఫిబ్రవరి 28, 2025న వీసాలు మంజూరై, ఏప్రిల్ 30న సింధ్‌లోని అమర్‌కట్‌లో వివాహం జరగాల్సి ఉండగా, సరిహద్దు మూసివేతతో ఈ వేడుక రద్దయింది. షైతాన్ సింగ్ కుటుంబం అటారీ?వాఘా సరిహద్దుకు చేరుకున్నప్పటికీ, ఆర్మీ అధికారులు వారిని అనుమతించలేదు, దీనితో కుటుంబం తీవ్ర నిరాశకు గురైంది.భారత్?పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో నివసించే సోధా రాజ్పుత్ సమాజం దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య వివాహ సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ సంబంధాలు సామాజిక మరియు సాంస్కృతిక సమైక్యతకు చిహ్నంగా నిలుస్తాయి. అయితే, పహల్గాం ఉగ్రదాడి మరియు దాని ఫలితంగా సరిహద్దు మూసివేత ఈ బంధాలను దెబ్బతీశాయి. షైతాన్ సింగ్ కుటుంబం వంటి అనేక కుటుంబాలు తమ బంధుత్వాలను కొనసాగించలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. సరిహద్దు మూసివేత షైతాన్ సింగ్ కుటుంబాన్ని నిరాశపరిచినప్పటికీ, వారి వీసాల గడువు మే 12, 2025 వరకు ఉండటం ఒక చిన్న ఆశాకిరణాన్ని అందిస్తోంది. ఈ తేదీలోపు సరిహద్దులు తిరిగి తెరుచుకుంటే, వివాహ వేడుక జరిగే అవకాశం ఉంది. అయితే, ఈ ఆశ రెండు దేశాల మధ్య రాజకీయ ఒడిదొడుకులపై ఆధారపడి ఉంది.సరిహద్దు మూసివేత, కఠినమైన ఇమ్మిగ్రేషన్ ఆంక్షలు సామాన్య పౌరులకు, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లోని కుటుంబాలకు గణనీయమైన ఇబ్బందులను కలిగిస్తున్నాయి. వీసా గడువులు, ఓసీఐ కార్డులు, సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సామాజిక సమైక్యతను కాపాడటానికి రెండు దేశాలు దౌత్య చర్చలను పునరుద్ధరించాలి.

## భద్రత సిబ్బందికి శిక్షణా కార్యక్రమం





విభారే న్యూస్ శ్రీశైలం ప్రతినిధి.దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందికి (28 నుంచి మూడు రోజులపాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. చంద్రవతికల్యాణమండపంలో ఈ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి.ఆలయ భద్రతా విధుల పట్ల సిబ్బందికి మరింత అవగాహన కలిగించేందుకు జిల్లా పోలీస్ శాఖ వారిని శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయవలసినదిగా దేవస్థానం కోరడం జరిగింది.తదనుగుణంగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా మరియు ఆత్మకూరు డీఎస్పీ శ్రీ ఆర్. రామాంజీ నాయక్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖవారు ఈ శిక్షణా కార్యక్రమంలో సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నారు.స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. ప్రసాదరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ మంజునాథ్ తదితర పోలీస్ సిబ్బంది ఈ శిక్షణా కార్యక్రమములో భద్రతా చర్యలకు సంబంధించిన అంశాలను సిబ్బందికి తెలియచెబుతున్నారు.ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీశైలక్షేత్రాన్ని ప్రతీరోజు వేలాదిసంఖ్యలో భక్తులు దర్శించడం జరుగుతోందన్నారు. అందుకే క్షేత్ర భద్రత అనేది ఎంతో ప్రాముఖ్యత గల అంశామన్నారు. ఈ కారణంగా భద్రతా సిబ్బంది విధినిర్వహణ భగవంతుని సేవగా భావించాలన్నారు. విధినిర్వహణ సమయంలో పూర్తి అప్రమత్తతో ఉండాలన్నారు.భద్రతా సిబ్బంది తమ విధినిర్వహణకు మానవత్వాన్ని కూడా జోడించాలన్నారు. అప్పుడే క్షేత్రాన్ని సందర్శించే భక్తులు సంతృప్తికరమైన సేవలు పొందగలరన్నారు.ముఖ్యంగా క్షేత్రాన్ని సందర్శించే ప్రతి భక్తుడిని అతిథిగా భావించాలన్నారు. సిబ్బంది వారికి నిర్దేశించిన ప్రదేశాలలో విధులు నిర్వహిస్తున్నప్పుడు భక్తులతో పూర్తి మర్యాదగా మెలగాలన్నారు. ముఖ్యంగా విధులలో ఉన్న భద్రతా సిబ్బంది భక్తులు అడిగే సాధారణ సమాచారాన్ని కూడా అందించాలన్నారు.అదేవిధంగా భద్రతా చర్యలతో పాటు క్షేత్ర పవిత్రతను కాపాడే భద్రత కూడా భద్రతా సిబ్బందిపై ఉంటుందన్నారు.టోల్ గేట్ వద్ద తనిఖీలు నిర్వహించేటప్పుడు ఎంతో పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలన్నారు.అదేవిధంగా ఆలయంలో దర్శన క్యూలైన్ల నిర్వహణ, రద్దీక్రమబద్ధీకరణ, వాహన రాకపోకల క్రమబద్ధీకరణ, వాహన పార్కింగ్ ప్రదేశాలు మొదలైనచోట్ల అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు

## రెండు రాష్ట్రాల బలగాల మోహరింపు

హైదరాబాద్, ఏప్రిల్ 28, మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా సాగుతున్న ఆపరేషన్ ను ఆపేందుకు ప్రాణాలు కాపాడుకునేందుకు మావోయిస్టులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. శాంతి చర్చలకు పిలవాలని.. కోరుకుంటూ లేఖలు విడుదల చేస్తున్నారు. తాజాగా రూపేష్ పేరుతో లేఖను మావోయిస్టులు విడుదల చేశారు. బీజాపూర్ తెలంగాణ సరిహద్దులో వందల కొద్దీ బలగాలు 'సీజ్ ఎరాడికేషన్ మిలటరీ ఆపరేషన్'ను ను నిర్వహిస్తున్నాయని మావోయిస్టులు ఆరోపిస్తున్నారు. ఈ ఆపరేషన్ వెంటనే ఆపాలని మావోయిస్టులు పిలుపునిచ్చారు. శాంతియుత చర్చల ద్వారా సమస్య పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటున్నారని.. మా పార్టీ ఎల్లప్పుడూ శాంతి చర్చలకు సిద్ధంగా ఉంటుందని కేంద్ర కమిటీ తరపున ఓ సందేశాన్ని మీడియా ద్వారా పంపించారు. కేంద్ర కమిటీ కూడా శాంతి చర్చలకు సంబంధించి లేఖలు జారీ చేసిందని కానీ ప్రభుత్వ ఉద్దేశ్యం వేరేలా కనిపిస్తోందని మావోయిస్టు నేత ఆరోపిస్తున్నారు. శాంతియుత చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పటికీ, ప్రభుత్వం అణచివేత , హింసను ఉపయోగించి సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తోందని ఆరోపిస్తున్నారు. బీజాపూర్–తెలంగాణ సరిహద్దులో పెద్ద ఆపరేషన్ ప్రారంభమైంది. కీలక మావోయిస్టు హిడ్మాను బలగాలు చుట్టుముట్టినట్లుగా ప్రచారం జరుగుతోంది. మావోయిస్టులకు కేంద్రంగా ఉన్న కర్రెగుట్టలను అటునుంచి చత్తీస్‌గఢ్ పోలీస్ బలగాలు ఇటువైపు నుంచి తెలంగాణ పోలీస్ బలగాలు చుట్టుముట్టాయి. కర్రెగుటల్లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోనుందన్న ప్రచారం జరుగుతోంది. ఇరు రాష్ట్రాల సంయుక్త ఆపరేషన్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగలనుంద ని చెబుతున్న సమయంలో శాంతి చర్చలకు మావోయిస్టులు పిలుస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారతదేశంలో నక్సలిజం ను అంతం చేయడానికి మార్చి 31, 2026 నాటికి గడువు పెట్టుకున్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా బలగాలు పనిచేస్తున్నాయి. బస్తర్ డివిజన్‌లో 2024 జనవరి నుండి 310 మంది మావోయిస్టులు హతమయ్యారు, 2021 నుండి మొత్తం 385 మంది హతమయ్యారు. ప్రస్తుతం బస్తర్‌లో కేవలం 400 మంది సాయుధ క్యాడర్‌లు మాత్రమే మిగిలి ఉన్నారని బస్తర్ ఐజీ పి. సుందర్‌రాజ్ ప్రకటించారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ కూడా బలహీనపడింది, కేవలం 12-14 మంది కమాండర్‌లు మాత్రమే చురుకుగా ఉన్నారు. 2024లో చత్తీస్‌గఢ్‌లో 287 మావోయిస్టులు హతమయ్యారు, 1000 మంది అరెస్టయ్యారు, 837 మంది లొంగిపోయారు. 2025 ఏప్రిల్ 19న, సుక్మా మరియు బీజాపూర్ జిల్లాల్లో 33 మావోయిస్టులు లొంగిపోయారు, దీంతో సుక్మాలోని బడేసెట్టి గ్రామం నక్సల్-రహితంగా ప్రకటించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు, విద్య, విద్యుత్, ఆరోగ్య సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా స్థానికుల మద్దతు సంపాదించే ప్రయత్నం జరుగుతోంది. నక్సల్-రహిత గ్రామాలకు రూ.1 కోటి అభివృద్ధి నిధులు కేటాయిస్తున్నారు. షా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ, నిధులు, ఆర్థిక మూలాలను అడ్డుకోవడం, ఇంటెలిజెన్స్ బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. ఈ కారణంగా మావోయిస్టుల శాంతి చర్చలను కేంద్రం పట్టించుకునే పరిస్థితుల్లో లేదు.

## హత్య జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ.



విభారే న్యూస్ ఏప్రిల్ 28 కర్నూలు జిల్లా ప్రతినిధి..కాంగ్రెస్ ఆలూరు ఇన్చార్జి లక్ష్మీనారాయణ దారుణ హత్య నేపథ్యంలో హత్య జరిగిన సంఘటన స్థలాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం పరిశీలించారు.ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ (60) ఆదివారం దారుణహత్యకు గురయ్యారు.అనంతపురం జిల్లా గుంతకల్లు నుంచి స్వగ్రామమైన కర్నూలు జిల్లా చిప్పగిరికి కారులో వెళుతుండగా గుంతకల్లు పట్టణ శివారులోని చిప్పగిరి రైల్వే బ్రిడ్జి స్పీడ్ బ్రేకర్ వద్ద గుర్తు తెలియని దుండగులు (ఏపీ03 వై 1899) టిప్పర్ తో కారును వేగంగా ఢీకొట్టి లక్ష్మీనారాయణను ఆదివారం హత్యకు గురి చేశారు.సోమవారం జిల్లా ఎస్పీ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. హత్యకు గల కారణాల పై జిల్లా ఎస్పీ ఆరా తీశారు.జిల్లా ఎస్పీతో పాటు ఆదోని ఒన్ టౌన్ సిఐ శ్రీరామ్, చిప్పగిరి ఎస్సై సతీష్, మంత్రాలయం ఎస్సై శివాంజల్ ఉన్నారు.

## 29 వ తేదీ శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య విశేష పూజలు..



విభారే న్యూస్ ఏప్రిల్ 28 కర్నూలు జిల్లా ప్రతినిధి..శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయంలో 29-04-2025 మంగళవారం,కృత్తిక నక్షత్రంతో కలిసి ఉంది.. ఇది అత్యంత యోగ దాయకం.ఈ సందర్భంగా శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి వారికి విశేషంగా పూజలు, అర్చనలు,సర్ప సూక్త విధానంగా పంచామృత అభిషేకాలు, కావడి సేవ జరుగును.శ్రీ స్వామి వారికి కావడి సేవ అత్యంత ప్రీతికరమైనది.దీర్ఘ కాలంగా వివాహ సమస్యలు,భూ సమస్యలు,సంతాన సమస్యలతో ఉన్నవారు ఈ రోజు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన ద్వారా తమ సమస్యలను దూరం చేసుకోగలరు..కావడి సేవ-250/-పంచామృత అభిషేకం -200/-మాసపూ-300/-నిత్య పూజ -3000/-సంప్రదించండి :-శ్రీధర్ శర7995202082దేవాలయంఫోన్పేగూగుల్ నెంబర్. .8896123777ఆఫీసుల్యాండ్ ఫోన్ నెంబర్.. 08518-234388

## మే 4 వ తేదీన నీట్ యుజి పరీక్ష నిర్వహణ సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

విభారే న్యూస్కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 28: మే 4 వ తేదీన నీట్ జఉ పరీక్ష నిర్వహణ సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..సోమవారం నీట్ జఉ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్ లు, లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4 వ తేదీన నీట్ జఉ పరీక్ష కర్నూలు నగరం లోని 16 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.. పరీక్షకు 4466 విద్యార్థులు హాజరు కానున్నారన్నారు..ఈ పరీక్ష మే 4 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు.పరీక్ష నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఒక్కొక్క పరీక్షా కేంద్రం వద్ద 2+2 పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు..అలాగే పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా కేంద్రాల వద్ద 163 ఃఔూ బవఇబితినీని విధించాలని తహసీల్దార్ లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం ఉండాలని,తాగు నీటి వసతి కల్పించాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సరైన సమయానికి చేరుకునేందుకు అవసరమైన బస్సు సదుపాయాలు కల్పించాలని, రవాణా విషయంలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల దగ్గర మెడికల్ స్టాఫ్ తో పాటు, ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద దివ్యాంగ విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా సెంటర్ కు 3,4 వీల్ చైర్ ల చొప్పున ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..సెంటర్లలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేదా అని ముందుగా విజిట్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..ప్రశ్నపత్రాలను సేఫ్ కస్టడీ లో ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్వో ను ఆదేశించారు.. జిల్లా స్థాయిలో ఒక హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఆర్వో ను ఆదేశించారు..నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదేశించిన విధంగా నీట్ జఉ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, నోడల్ అధికారి పాయల్ ప్రియదర్శిని, డిఎస్పీ బాబు ప్రసాద్, అదనపు డిఎంహెచ్వో డా.భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు..



## చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య అత్యంత బాధాకరం...

### - మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు..


విభారే న్యూస్ ఏప్రిల్ 28 కర్నూలు జిల్లా ప్రతినిధి..ఆలూరు నియోజకవర్గం దారుణ హత్య అత్యంత భాగాకరమని మాజీ ఎమ్మెల్సీ మాజీ డిసిసి అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం సంఘటన స్థలానికి చేరుకొని లక్ష్మీనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసి అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నిందితులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని.కాంగ్రెస్పార్టీమంచినాయకుడినికోల్పోయిందని లక్ష్మీనారాయణ ఆలూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉండి పార్టీని ముందుకు నడిపించాడని, పార్టీలకు అతీతంగా చట్టాన్నిఅమలు చేసి అధికార, ప్రతిపక్షమా అని లేకుండా ఈ దారుణానికి ఒడిగట్టిన వారిని చట్టం ముందు నిలబెట్టి శిక్షించాలని సుధాకర్ బాబు డిమాండ్ చేశారు.కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ సీ బజారన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు మొదలగువారు సందర్శించారు.

# ఏపీలో 9 రకాల స్కూల్స్

విజయవాడ, ఏప్రిల్ 28, ఏపీలో కూటమి ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలు చేపట్టింది. గత వైసీపీ ప్రభుత్వంలో తీసుకొచ్చిన 117 జీవో రద్దు చేసి మొత్తం 9 రకాల బడుల విధానం అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారులు ప్రాథమిక జాబితాను రూపొందించారు. కూటమి ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలపై దృష్టి పెట్టింది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ-117ను రద్దు చేసి, దానికి ప్రత్యామ్నాయంగా 9 రకాల పాఠశాలలు తీసుకురాబోతుంది. ఇందుకు సంబంధించి అధికారులు ప్రాథమిక జాబితాను రూపొందించారు. ఇప్పటి వరకు ఉన్న 6 రకాల బడులు స్థానంలో మరో మూడు జోడించి 9 రకాల బడుల విధానం అమలు చేయనున్నారుఉన్నత పాఠశాలలో 4 రకాలు, ప్రాథమిక పాఠశాలల్లో 45 మంది లోపు ఉంటే బేసిక్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పిలుస్తారు. 45 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే తరగతికొక టీచర్‌ను కేటాయిస్తారు. వీటిని ఆదర్శ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పిలుస్తారు. 1-10 తరగతులుంటే బేసిక్, ఆదర్శ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు 900 వరకు ఏర్పాటు చేయనున్నారు. కొన్ని ప్రాథమికోన్నత స్కూల్స్, ఇంటర్మీడియట్‌తో కలిపి హైస్కూల్ ప్లస్‌లుగా కొనసాగిస్తారు. క్షేత్రస్థాయి పరిస్థితుల కారణంగా 240కి పైగా ప్రాథమికోన్నత బడులను కొనసాగించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ముందుగా 5 రకాల బడులను తీసుకురావాలని భావించినప్పటికీ క్షేత్రస్థాయి పరిస్థితుల నేపథ్యంలో మొత్తం 9 రకాలు పాఠశాలలను ఏర్పాటు చేయనున్నారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి నూతన బడుల విధానం అమల్లోక రానుంది. 9 రకాల బడులు అంగన్‌వాడీలను మార్పు చేసి ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్- 1, 2 (ఎల్‌కేజీ, యూకేజీ) బడులను శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్ గా ఏర్పాటు చేస్తారు. వీటిని మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహించనుంది. ప్రీ ప్రైమరీ-1, 2తో పాటు ఒకటి, రెండో తరగతులు కలిపి ఫౌండేషన్ పాఠశాలలుగా పిలుస్తారు. పీపీ-1, 2తోపాటు 1-5 తరగతులు ఉండే పాఠశాలలను బేసిక్ ప్రైమరీ స్కూల్స్ గా ఏర్పాటు చేస్తారు. 1-5 తరగతుల్లో 45 మందిలోపు పిల్లలుంటే వాటిని బేసిక్ ప్రైమరీ స్కూల్స్ గా పరిగణిస్తారు. పీపీ-1, 2, ఒకటి నుంచి ఐదో తరగతి వరకూ ఉండి, 45 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులుంటే ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా పరిగణిస్తారు. ప్రాథమికోన్నత పాఠశాలలు కొనసాగనున్నాయి. 6, 7, 8 తరగతుల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా కొన్నింటిని ఉన్నత పాఠశాలలుగా, మరికొన్నింటిని ప్రాథమిక పాఠశాలలుగా పరిగణిస్తారు. 6 నుంచి 10 తరగతులు వరకు ఉన్నత పాఠశాలలు ఉంటాయి. 1-10 తరగతులు ఉంటే బేసిక్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పరిగణిస్తారు. జీఓ-117 రద్దుతో 3, 4, 5 తరగతులను వెనక్కి తీసుకొచ్చి వీటికి 1, 2 తరగతులను జోడించారు. 1-10 తరగతులు ఉంటే ఆదర్శ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేసి, ప్రాథమిక బడుల్లో 45 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉంటే తరగతికి ఒక్క ఉపాధ్యాయుడిని కేటాయిస్తారు. రాష్ట్రంలో మొత్తం 294 హైస్కూల్ ప్లస్‌లు కొనసాగిస్తారు. వీటిల్లో 1-12 లేదా 6-12 తరగతులు ఉంటాయి.

# ఇప్పుడు గౌతమ్ సవాంగ్ వంతు

విజయవాడ, ఏప్రిల్ 28, (న్యూస్ పల్స్) వైసీపీ హయాంలో తప్పులు చేశారని.. అవినీతికి పాల్పడ్డారని.. ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు ఐపీఎస్ అధికారులను కూటమిసర్కారు విచారిస్తున్న విషయం తెలిసిందే. వీరిపై కీలక నిర్ణయాలు తీసుకుని జైళ్లకు కూడా పంపిస్తోంది. ఇటీవల గుంటూరుకు చెందిన శ్రీలక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్ యజమానిని మాజీ మంత్రి విడదల రజనీ బెదిరించి.. రూ.2.2 కోట్ల రూపాయలను గుంజిన వ్యవహారంలో ఐపీఎస్ అదికారి పల్లె జాషువాను విచారించిన విషయం తెలిసిందే. దీనిపై మరింత కూపీ లాగుతున్నారు. ఇక, ముంబైకి చెందిన.. నటి జెత్వానీని అన్యాయంగా ఏపీకి తీసుకువచ్చి.. విజయవాడలో నిర్బంధించి.. ఆమెను, ఆమె కుటుంబాన్ని వేధించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐపీఎస్.. సీతారామాంజ నేయులును కూడా.. పోలీసులు అదుపులోకి తీసుకోవడం.. జైలుకు తరలించడం తెలిసిందే. ఇలా.. అప్పట్లో దూకుడుగా వ్యవహరించిన ఐపీఎస్‌ల ను కూటమి సర్కారు తనదైన శైలిలో విచారిస్తుంది. ఇక, ఈ పరంపరలో మరో పేరు తెరమీదికి వచ్చింది. అదే.. గౌతం సవాంగ్. వైసీపీ హయాంలో ఏపీడీజీపీగా పనిచేసిన గౌతం సవాంగ్.. అనేక ఆరోపణలు ఎదు ర్కొన్నారు. ముఖ్యంగా డీజీపీగా ఉన్న సమయంలో చంద్రబాబుపై రాళ్లదాడి జరిగినప్పుడు.. టీడీపీ ఆఫీసుపై వైసీపీ నాయకులు దాడులు చేసినప్పుడు ఆయన రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని టీడీపీ నేతలు చెబుతున్నారు. రాళ్ల దాడిని ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన కింద చూడాలని ఆయన వ్యాఖ్యలు చేసిన విషయాన్ని చెబుతున్నారు. అదేవిధంగా సీఎం చంద్రబాబు ఇంటిపై దాడి చేసేందుకు ప్రయత్నించిన.. మాజీ మంత్రి జోగి రమేష్ ఉదంతాన్ని కూడా ఆయన లైట్ తీసుకున్నారు. మరీ ముఖ్యంగా విశాఖలో మత్తు వైద్య నిపుణుడు.. డాక్టర్ సుధాకర్‌పై పోలీసులు ప్రదర్శించిన దాష్టీకం పై కూడా.. అప్పటి డీజీపీగా సవాంగ్ ఖండించకపోవడాన్ని గుర్తు చేస్తున్నారు. కట్ చేస్తే.. ఈ విషయాలు ఎలా ఉన్నా.. తాజాగా.. ఏపీపీ ఎస్సీలో వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలను .. అవినీతిని ప్రభుత్వం వెలికి తీస్తోంది. డీజీపీగా ఉన్న సవాంగ్‌ను అనూహ్యంగా జగన్.. ఏపీపీఎస్సీ చైర్మన్‌ను చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గ్రూప్-1 పరీక్ష సహా.. నియామకాలపై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే కోట్ల రూపాయల



ముడుపులు చేతులు మారినట్టు కూడా.. వార్తలు వెలువడ్డాయి. తాజాగా ఈ విషయాలపై కూడా.. సర్కారు దృష్టి పెట్టింది. మొత్తంగా.. ఇప్పుడు గౌతం సవాంగ్ వంతు వచ్చిందని.. పోలీసు వర్గాలు చెబుతున్నాయి.


# గంటా వర్సెస్ విష్ణుకుమార్ రాజు



విశాఖపట్టణం, ఏప్రిల్ 28, విశాఖ సిటీలో కూటమి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, గంటా శ్రీనివాసరావు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇటీవల ఫిలింనగర్ క్లబ్ లీజ్ విషయంలో విష్ణుకుమార్ రాజు కలెక్టర్ కు లేఖ రాశారు. అయితే ఆ వ్యవహారం ది భీమిలి నియోజకవర్గం పరిధిలోకి వస్తుందని.. తనకు తెలియకుండా లీజు వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి ఎలా తీసుకెళ్లారని అంటూ విష్ణు కుమార్ పై మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ ఫైర్ అయ్యారు. ఈ లీజు వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికీ తీసుకెల్లే సమయంలో మీరు అందుబాటులో లేరని.. గంటా శ్రీనివాస్ కు క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు విష్ణు కుమార్. ఓ కార్యక్రమంలో గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు. ఆ సమయంలో గంటా కారులో కూర్చొని సీరియస్ గా మాట్లాడుతుంటే.. విష్ణు కుమార్ రాజు కారు పక్కనే నిలబడి సమాధానం చెబుతూ ఉన్నారు. ఈ తతంగాన్ని మీడియా వీడియోలు తీసింది. గంటా శ్రీనివాసరావు మాత్రం వినకుండా కేకలు వేస్తూ వాహనంలో కూర్చొని మరింత ఆగ్రహంతో స్పందించారు. ఈ క్రమంలో తోటి నేతలు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా.. గంటా అదేం పట్టించుకోకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. 2014లో విశాఖ ఫిల్మ్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. సినిమా , సాంస్కృతిక కార్యకలాపాల ప్రభుత్వం నుండి భూమిని లీజుకు తీసుకుంది. ఈ భూమి విలువైన బీచ్ రోడ్డు ప్రాంతంలో ఉండటం వల్ల, దీనిపై రాజకీయ నాయకులు , వివిధ గ్రూపుల దృష్టి పడింది. వైఎస్ఆర్‌సీపీ హయాంలో క్లబ్ పాలకవర్గం మారిపోయింది. విజయసాయిరెడ్డి కనుసన్నల్లో ఈ వ్యవహారాలు నడిచాయని చెబుతారు. 2024 జూన్‌లో, క్లబ్‌లోని "వైఎస్ఆర్ లాన్స్" అనే పేరును క్లబ్ సభ్యులు తొలగించారు. గత వైసీపీ ప్రభుత్వం క్లబ్‌పై ఒత్తిడి చేసి, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేరుతో బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యను క్లబ్ సభ్యులు వ్యతిరేకించారు, వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత, ఈ పేరును తొలగించారు. ఈ క్లబ్ లీజు వ్యవహారంలో ఏం జరిగిందో ఆ క్లబ్ భీమిలి నియోజవర్గంలోకి రావడమే కాదు ఆ క్లబ్ ఏర్పాటులో గంటా శ్రీనివాసరావు కూడా కీలక పాత్ర పోషించారు. విష్ణుకుమార్ రాజు క్షమాపణలు చెప్పినందున .. ఈ వ్యవహారంలో ఇంతటితో సద్దుమణిగిపోయి ఉంటుందని భావిస్తున్నారు.

# అమరావతికి మహర్దశ

అమరావతి, ఏప్రిల్ 28 ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన ఖరారయింది. మే 2వ తేదీన ప్రధాని అమరావతి పర్యటనకు వస్తున్నారు. రాజధాని పునర్మిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం కూడా అధికారికంగా ప్రకటిచింది. ప్రధాని సాయంత్రం నాలుగు గంటలకు అమరావతికి చేరుకుని దాదాపు రెండు గంటల పాటు అక్కడే ఉంటారు. అయితే ప్రధాని మోదీ ఈసారి కీలక ప్రకటనలు చేయనున్నారని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ కు గత ఐదేళ్లుగా రాజధాని లేకుండా పోయింది. అమరావతిలో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. 2014లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిన తర్వాత వచ్చి నాలుగు మాటలు, మూట మట్టి ఇచ్చి, నీళ్లు ఇచ్చిపోయారన్న విమర్శలు అప్పట్లో బలంగానే వినిపించాయి. పరిస్థితులు వేరుగా ఉండటంతో... అయితే 2014 నాటి పరిస్థితులు... 2024 నాటి పరిస్థితులు రాజకీయంగా వేరుగా ఉన్నాయి. నాడు మోదీకి చంద్రబాబు అవసరం లేదు. నేడు మాత్రం మోదీకి చంద్రబాబు మద్దతు ఖచ్చితంగా ఉండాలి. అందుకే నాడు అమరావతి నిర్మాణానికి పెద్దగా నిధులు కానీ, ప్రకటనలు కానీ చేయకుండా వెళ్లిపోయారని అంటున్నారు. అయితే ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పదిహేను వేల కోట్ల రూపాయల రుణాన్ని అప్పుగా ఇవ్వడానికి కేంద్ర అనుమతి ఇచ్చింది. వరల్డ్ బ్యాంకు, ఆసియన్ డెవలెప్ మెంట్ బ్యాంకు నుంచి కలిపి పదిహేను వేల రూపాయలు, హడ్కో నుంచి మరో పదకొండు వేల కోట్ల రూపాయల రుణాలను తీసుకుని అమరావతి తొలి దశ పనులను వచ్చే నెల 2వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నారు. నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు ఖరారయ్యాయి. మోదీ శంకుస్థాపన తర్వాత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, మూడేళ్లలో పనులు పూర్తి చేసి అమరావతికి రూపు రేఖలు తీసుకు రావాలన్నలక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ సమయంలో రాష్ట్రానికి వస్తున్న నరేంద్ర మోదీ ఖచ్చితంగా మంచి సానుకూల ప్రకటన చేస్తారని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ సంస్థల ఏర్పాటుకు ఇప్పటికే అమరావతిలో భూములు కేటాయించారు. వాటి ఏర్పాటు కూడా సత్వరం పూర్తయ్యేలా ప్రధాని ప్రకటన ఉండే అవకాశముంటుందని చెబుతున్నారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సాయాన్ని కూడా అందించే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేకపోతున్నారు... ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్ ఖరారయింది. మే2న సాయంత్రం నాలుగు గంటలకు అమరావతి పునర్మిర్మాణ పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. పదిహేను నిమిషాల పాటు రోడ్ షో ఉంటుంది. తర్వాత బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ఇందుకోసం సచివాలయం వెనక భారీ వేదికను సిద్ధం చేశారు. మూడు గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు హెలికాప్ట్ లో అమరావతికి చేరుకుంటారు.



అనంతరం 1.1 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహిస్తారు. తర్వాత అమరావతి పెవిలియన్ ను సందర్శించి సాయంత్రం ఐదు గంటల వరకూ సభలో ప్రసంగించి తిరిగి ఢిల్లీకి బయలుదేరిసుమారు 5 లక్షల మంది ప్రజలు ప్రధాని సభకు వస్తారని అంచనా వేస్తున్నారు. దానికి తగినట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు మంత్రి నారాయణ. ఇ 11,ఇ13,ఇ 15 రోడ్లతో పాటు సీడ్ యాక్సిస్ రోడ్డు నుంచి రాకపోకలు జరుగుతాయి. ఇప్పటికే పోలీస్ శాఖ రోడ్లు పరిశీలించి గుంతలు పూడ్చాలని సూచించింది.. ప్రధాని సభకు వచ్చే వాహనాల కోసం మొత్తం 11 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటుచేస్తున్నారు. మొత్తం 8 రోడ్ల ద్వారా సభా వేదిక వద్దకు చేరుకోవచ్చుమంగళగిరి నుంచి రెండు రోడ్లు. తాడేపల్లి నుంచి ఒకటి,వెస్ట్ బైపాస్ నుంచి ఒకటి, ప్రకాశం బ్యారేజి నుంచి రెండు, తాడికొండ నుంచి ఒకటి, హరిశ్చంద్రాపురం నుంచి ఒక రోడ్డు ద్వారా సభా వేదిక వద్దకు చేరుకోవచ్చు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ జామ్ కు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని పోలీస్ శాఖ తెలిపింది. పోలీస్ శాఖ సూచనల మేరకు రెండు రోజుల్లోగా రోడ్లన్ని సరిచేయాలని సీఆర్డీఏ అధికారులకు ఆదేశించినట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఈ స్వల్ప మార్పులు మినహా ప్రధాని మోదీ అమరావతి పర్యటన లో ఎలాంటి చేంజెస్ ఉండవని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# పరిశ్రమలే లక్ష్యం..ఉద్యోగాలే ధ్యేయం

## మీట్ విత్ స్టేక్ హోల్డర్స్ కార్యక్రమం లో ఎంపి చిన్ని

విజయవాడ,విజయవాడ లో రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిఫెన్స్, ఏరోస్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్ల రూపకల్ప కోసం మీట్ విత్ స్టేక్ హోల్డర్స్ కార్యక్రమం జరిగింది. ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఈ సెమినార్ లో ప్రసంగించారు. తరువాత మీడియాతో మాట్లటాడుతూ ఏపీ లో రాష్ట్ర ప్రజలు ఎన్నాళ్ళగానో కల కంటున్న కల సాకారం కాబోతుందని అన్నారు. డి. ఆర్. డి. వొ మాజీ చైర్మన్ సతీష్ ఆధ్వర్యంలో డిఫెన్స్ పాలసీ పై సెమినార్ జరుగుతుంది. డిఫెన్స్, ఏరోస్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్ల రూపకల్ప కోసం పాలసీ అధ్యయనం చేయటం జరుగుతుంది. త్వరలో ఒక పాలసీ తయారు చేసి తెలియజేస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లో పరిశ్రమలు లక్ష్యంగా ఉద్యోగాలే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రంలో డిఫెన్స్ పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా పాలసీ తయారు చేస్తున్నాం. దేశం మొత్తం మీద డిఫెన్స్ పరిశ్రమలు ఆంధ్రాలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. మన రాష్ట్రంలో వనరులు బావున్నాయి...రోడ్, రైల్వే, జల రవాణా అనుకూలంగా ఉంది. దేశం మొత్తం.మీద 17 డిఫెన్స్ కంపెనీలు ఉంటే 7 కంపెనీల ప్రతినిధులు సెమినార్ కి హాజరయ్యారు. హైదారాబాద్, విజయవాడ ఇతర ప్రాంతాల నుంచి పారిశ్రామిక వేత్తలు వచ్చారు.

# గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టులో సవాల్ చేసిన టీజీపీఎస్సీ.. విచారించనున్న సీజే ధర్మాసనం..!

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షల పిటిషన్‌పై హైకోర్టులో అప్పీల్ చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేసింది. పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు సీజే ధర్మాసనం విచారించే అవకాశం ఉన్నది. గ్రూప్-1లో అక్రమాలు జరిగాయని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగ్గా జరగలేదని పిటిషనర్లు ఆరోపించారు. గ్రూప్-1 మెయిన్స్‌లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు సింగిల్ బెంచ్ విచారణ జరిపింది. విచారణ పూర్తయి తుది తీర్పు వెలువడే వరకు నియామక పత్రాలు జారీ చేయొద్దంటూ ఆదేశాలు జారీ చేసింది. అప్పటి వరకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను కొనసాగించొచ్చని చెప్పింది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి సంబంధించి టీజీపీఎస్సీ జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించింది. జులై 7న ఫలితాలు విడుదల చేసింది. అనంతరం మెయిన్స్ పరీక్షలను పరీక్షలు చేపట్టింది. అక్టోబర్ 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు టీఎస్‌పీఎస్సీ మెయిన్స్ నిర్వహించింది. పరీక్షలకు సంబంధించిన ఫలితాలను ప్రకటించి.. సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టింది. మూల్యాంకనం విషయంలో పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడంతో సింగిల్ బెంచ్ జడ్జి గత వారం నియామకాలు చేపట్టొద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా సింగిల్ బెంచ్ ఆదేశాలను టీజీపీఎస్సీ సవాల్ చేసింది.

# ఉగ్రదాడిపై "మానవత" ఆగ్రహం

## - పర్యాటకుల మృతికి ఘన నివాళి
## - మతోన్మాద పాక్ ముష్కరులు మూల్యం చెల్లించక తప్పదు

తిరుపతి,ఏప్రిల్ 28:కాశ్మీర్ లోని పహల్గాంలో మతోన్మాద పాక్ ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణారహితంగా దాడి చేసి కాల్చి చంపిన పాక్ ముష్కరులు మూల్యం చెల్లించక తప్పదని తిరుపతి మానవత శాఖ తీవ్రంగా హెచ్చరించి, ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం ఉదయం తిరుపతిలోని రుద్రరాజు సంపూర్ణమ్మ గార్డెన్స్ లో జరిగిన సమావేశంలో మానవతా సభ్యులు ముష్కరుల దాడిలో మృతి చెందిన హిందూ బంధువులకు మౌనం పాటించి, ఘన నివాళి అర్పించారు. కాశ్మీర్ ఘటనను మతోన్మాద దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ఓంకారంతో పుష్పాంజలి ఘటించి భారత్ మాతాకీ జై, వందేమాతరం, జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. పాక్ ఉగ్రవాద ముష్కరులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హిందూ దేశంలో పాక ఉగ్రవాదులను ఏరి పారేయాలి అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భగవంతుని ప్రార్థించారు. అనంతరం మానవతా నెలవారి సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మానవతా సెంట్రల్ కమిటీ డైరెక్టర్ ఎన్వి కృష్ణారెడ్డి, చైర్మన్ భార్గవ, కో చైర్మన్ రాళ్లపల్లి మాధవ నాయుడు, అధ్యక్షులు ఎన్వి రమణ, కార్యదర్శి సుకుమార్ రాజు, కోశాధికారి భాస్కర్ రెడ్డి, కమిటీ సభ్యులు వేణుగోపాల్, పద్మనాభం, భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి, సిరిగిరి శంకర్ రాజు, గురు ప్రసాద్, రిటైర్డ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, సాయి కృష్ణమరాజు, సుందర కుమార్ రాజు, కోనేటి రవి రాజు,బాలాజీ నాయుడు, మాధవ రాజు, నరసింహులు, మార్కండేయ రెడ్డి, రామస్వామి, సాయి రెడ్డి, నిరంజన్ నాయుడు, లోక్ సింగ్, షణ్ముగం, రమణయ్య, సుధాకర్ బాబు, నీరజ,భార్గవి, నవీన్, ప్రవీణ్, లోకేష్, సుధాకర్ అధిక సంఖ్యలో మానవతామూర్తులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం పోలీసులకు 110 ఫిర్యాదులు:జిల్లా ఎస్పీ. అధిరాజ్ సింగ్ రాణా




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 28- జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 110 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## త్వరలో ల్ రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభం

--జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 28-సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా కేంద్రంలో కెనాల్ కాంపౌండ్ లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో త్వరలో రక్త నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీలో వెయ్యి రూపాయలు చెల్లిస్తే జీవితకాలం సభ్యత్వం ఉంటుందని, 12 వేలు చెల్లించి వైస్ ప్యాట్రాన్ గా, 25 వేలు చెల్లించి ప్యాట్రాన్ గా ఉండే అవకాశం ఉందని, ప్యాట్రాన్, వైస్ ప్యాట్రాన్ కు ప్రెసిడెంట్ చేతుల మీదుగా సర్టిఫికేట్, మిగతా వారికి గవర్నర్ చేతుల మీదుగా సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు వెయ్యి రూపాయలు, ఆధార్ కార్డు, 2 ఫోటోలు ఇచ్చి శాశ్వత సభ్యత్వం పొందాలన్నారు. సభ్యత్వం పొందిన వారికి అవసరమైనప్పుడు లేదనకుండా బ్లడ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అప్కాస్ కు సంబంధించి ఒప్పంద ప్రాతిపదికిన సిబ్బందిని నియమించుకోవడానికి అధికారులు నేరుగా ఫైల్ ను జిల్లా ఇంచార్జి మంత్రి పంపుతున్నారని అలా కాకుండా జిల్లా కలెక్టర్ నుండి ఫైల్ పంపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలకు వెళ్లినప్పుడు ప్రజల నుండి వివిధ రకాల వినతులు ఇవ్వడం జరుగుతుందని వాటిని కూడా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# మే 15 నుండి 30 వ తేదీ లోపు పొగాకు కొనుగోలు చేయాలి

### పొగాకు కంపెనీ లను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య






విభారే న్యూస్.కర్నూలు,ప్రతినిధి ఏప్రిల్ 28: మే 15 నుండి 30 వ తేదీ లోపు పొగాకు కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పొగాకు కంపెనీ లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పొగాకు కొనుగోలుపై కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయాధికారి, ఎ.డి మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా జేసీ పొగాకు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ పొగాకు కొనుగోలు ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అలా కాకుండా మంచి ధర ను ఇవ్వాలని సూచించారు..పూర్తిగా పొగాకు పంటను ఓజీఎ 15 నుండి 30 వ తారీఖు లోపు కొనుగోలు చేయాలని జేసీ పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. (సిరి పొగాకు) కు సంబంధించి కొనుగోలు కేంద్రాన్ని ఓర్వకల్లు లో ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయాలని ఆదేశించారు. బీడి పొగాకు , నాటురకం పొగాకు ను కూడా పూర్తిగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని, కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు.ఈ విషయం పై పొగాకు కంపెనీ ప్రతినిధులతో మరొక సమావేశం నిర్వహించి జిల్లాలో పండించిన పొగాకును పూర్తిగా, మంచి ధరలతో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని జేసీ తెలియజేశారుసమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఏడి మార్కెటింగ్ నారాయణమూర్తి, సహాయ వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి, కర్నూలు డివిజన్ మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు .

## 30,985 ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాం :జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 28-ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన 32,796 దరఖాస్తులలో ఇప్పటివరకు 30,985 ఫిర్యాదులను పరిష్కరించామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్వో రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులలో ఇప్పటివరకు 30,985 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. రీఓపెన్ అయిన 59 దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు.గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా పెండింగ్ లో ఉన్న 157మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా, సిటిజన్ ఈ-కేవైసీ, 637 వర్క్ ఫ్రం హోం డేటా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పెండింగ్లో ఉన్న మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 24శాతం మంది మాత్రమే మొబైల్ యాప్ వినియోగిస్తున్నారని ఇంటింటికి వెళ్లి మొబైల్ ఉన్న ప్రతి ఒక్కరి చేత నంబర్ సేవ్ చేయించి హాయ్ అని మెసేజ్ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఏల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## జిల్లా లో 43,021 బంగారు కుటుంబాలు :జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 28-పి4 సర్వే ద్వారా గుర్తించిన 43,021 బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శులను అన్వేషించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పేదరికాన్ని నిర్మూలించేందుకు గాను పి4 (ప్రజా-ప్రైవేట్-ప్రజల భాగస్వామ్యం) సర్వే చేసి రాష్ట్రంలో ఉన్న సంపన్నులను మార్గదర్శులుగా, అత్యంత పేదవారిని బంగారు కుటుంబాలుగా గుర్తించి వారికి అవసరమైన చేయూతను ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 43,021 బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. అదే విధంగా జిల్లా పరిధిలో ఉన్నత స్థాయి వ్యక్తులను గుర్తించి మార్గదర్శులుగా నమోదు చేయాలని మండల తహశీల్దార్లను, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు కూడా మార్గదర్శి కుటుంబాలను స్ఫూర్తిగా తీసుకొని బంగారు కుటుంబాలకు చేయూత ఇవ్వాలని కోరారు.

## ప్లే కార్డుల నిరసన - రిలే నిరాహార దీక్షలు...

**- ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్...ఎమ్మిగనూరు డిపో..**




విభారే న్యూస్ ఏప్రిల్ 28 ఎమ్మిగనూరు..రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం రోజు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సోమవారం నాడు ఎమ్మిగనూరు డిపోలో రీజనల్ అధ్యక్షులు ఎన్. ఆర్.నాయుడు అధ్యక్షతన డిపో అధ్యక్ష కార్యదర్శులు, ఎస్. ఏం.రఫీక్,ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో మా యొక్క న్యాయమైన డిమాండ్లను ప్లే కార్డుల ద్వారా ఎమ్మిగనూరు డిపో గేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అక్కడనుండి నిరాహార దీక్షలను కూర్చోవడానికి సమకూర్చిన డేరా వరకు అందరూ నినాదాలు చేస్తూ నిరాహార దీక్షలకు గంగుండి నాగరాజు, ఎం. చంద్రయ్య, కే. తిమ్మప్ప కండక్టర్లను నిరాహార దీక్షలకు కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రింది సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది.ప్రధాన డిమాండ్లు:-1/2019 భద్రతా సర్క్యులర్ ను అమలు చేయాలి.ఉద్యోగులకు డబుల్ డ్యూటీ అమౌంట్ పెంచాలి.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ ద్వారా వేతనాలు పెంచాలి. ఉద్యోగులపై విధించే అక్రమ సస్పెన్స్ ,రిమూ వల్స్ ఆపాలి. పారదర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీని అమలు చేయాలి. 4 సంవత్సరాలుగా ఆగిపోయిన అన్నీ క్యాటగిరీల్లో ప్రమోషన్లు ఇవ్వాలి.మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవులు ఇవ్వాలినాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి.ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తి జీవితం ఇవ్వాలి.ఈహెచ్ ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలి.ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ/ప్రభుత్వం ద్వారా కొనాలి ఆర్టీసీ లో ఉన్న విధంగానే క్యాడర్ స్ట్రెంత్ ను అమలు చేయాలి.రిటైర్డు ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సుల్లో ప్రయాణాలను అనుమతించాలి.ఆఫీసు సిబ్బంది దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి.ఉద్యోగులకు అవసరాన్ని బట్టి ఈ ఓ ఎల్ మంజూరు చేయాలి. రీజనల్ అధ్యక్షులు నాయుడు ప్రసంగించారు. అదేవిధంగా డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చేస్తున్నామని 29వ తేదీ కూడా ఉంటుందని అందరూ ఇదే విధంగా ఉత్సాహంతో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో సంయుక్త కార్యదర్శి ఎం. ఎం.డీ.షరీఫ్ ,డిపో వర్కింగ్ అధ్యక్షుడు ఎన్. పి. ఎం. సాహెబ్, ఉపాధ్య క్షులు కె. ఎం.సాహెబ్,ప్రచార కార్యదర్శులు బజారప్ప భాస్కర్, ఎలక్ట్రిషన్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 30 వతేదిన కౌన్సిల్ సమావేశం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 28-స్థానికమున్సిపాలిటీకౌన్సిల్ సమావేశం 30 వ తేదీన జరగనున్న నేపథ్యంలో సోమవారం ఒ ప్రకటన ద్వారా కమిషనర్ నిరంజన్ రెడ్డి వెల్లడించారు . మున్సి పాలిటీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఛైర్పర్సన్ మాబున్నీసా అధ్యక్షత సమావేశం ప్రారంభ మవుతుందన్నారు .కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

### పన్ను చెల్లింపునకు రాయితీ కీ రెండు రోజులు మాత్రమే

---నిరంజన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 28-నంద్యాల పట్టణ పరిధిలో 2024-25 ఆర్థిక ఏడాదికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల బకాయిలను ఏకమొత్తంగా చెల్లించేందుకు వడ్డీపై 50 శాతం రాయితీ గడువు ఈ నెల 30 తేదితో ముగుస్తుందని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి సోమవారం తెలిపారు. అదే విధంగా 2025-26 ఆర్థిక ఏడాదికి సంబంధించిన ఆస్తి ఖాళీ స్థలాల పన్నులు ఈ నెలాఖరులోపు చెల్లించిన వారికి ప్రభుత్వం 5 శాతం రిబెట్ అవకాశం కల్పించిందన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపాల్టీ కార్యాలయంలో పట్టణ ప్రజలు సెలవు రోజుల్లో పన్నులు చెల్లించేందుకు ప్రత్యేక కౌంటరు ఏర్పాటు చేసినట్లు వివరించారు. మీ సేవ, సీడీఎంఏ వెబ్సైట్ లేదాయాప్ద్వారా పన్ను చెల్లించి రశీదు పొందవచ్చని సూచించారు.




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190